క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

పామూరు: మండల కేంద్రమైన పామూరు విద్యుత్‌సబ్‌స్టేషన్ పరిధి, మండలంలోని బొట్ల గూడూరు విద్యుత్ సబ్‌స్టేషన్ పరిదిలో మెయింటెనెన్స్, మరమ్మతుల దృష్ట్యా నేడు శని వారం ఉదయం 7 గంటల నుంచి ఉదయం 10 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తు న్నట్లు ఏడీ డీ కృష్ణారెడ్డి శుక్రవారం ఒక ప్రకట నలో తెలిపారు.

సాయిబాబా ఆలయానికి రూ.లక్ష విరాళం

పామూరు: మండల కేంద్రం పామూరు పోస్టాఫీస్ వద్దగల సాయిబాబా ఆలయానికి నెల్లూరు సంతపేటకు చెందిన సింహపురి హార్డ్ వేర్ అండ్ పేయింట్ యాజమాన్యం కోట సూర్యనారాయణ, లక్ష్మీకుమారి దంపతులు శుక్రవారం రూ.1 లక్ష విరాళం అందజేసినట్లు ఆలయ చైర్మన్ పబ్బతి వెంకటసుబ్బయ్య తెలి పారు. ఈసందర్భంగా దాతలకు చైర్మన్ కృతజ్ఞ తలు తెలిపారు.

సీజనల్ వ్యాధులతో జాగ్రత్తలు తప్పనిసరి



ఆశావర్కర్ల సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ సందీప్

హనుమంతునిపాడు: సీజనల్ వ్యాధులపై ప్రజ లకు ఎప్పటికప్పుడు సూచనలు, సలహాలు ఇవ్వాలని ఆరోగ్య సిబ్బందిని పీహెచ్‌సీ వైద్యుడు డాక్టర్ సందీప్ ఆదేశించారు. శుక్ర వారం పీహెచ్‌సీలో జరిగిన ఆశాలకు, ఆరోగ్య సిబ్బందికి జరిగిన సెక్టార్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆశావర్కర్లు, ఆరోగ్య కార్యకర్తలు, హెల్త్ క్లినిక్‌లో ఎంఎల్‌హెచ్‌పీలు ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. వర్షాకాలంలో దోమల కాటుకు గురవకుండా ముందస్తుగా తీసుకోవాలిన నివారణ చర్యలపై ప్రజలకు సలహాలు సూచలివ్వాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్ లక్ష్మీభార్గవి, సీహెచ్‌ఓ చెన్నయ్య, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

నేడు లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో పల్లకి సేవ

కనిగిరిరూరల్: స్థానిక దేవాంగనగర్‌లోని లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో శనివారం పల్లకి సేవా కార్యక్రమం జరుగుతుందని ఆలయ కమిటీ నాయకులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 12వ తేది శనివారం ఉదయం 9 గం టలకు స్వామి వారి పల్లకి సేవ, ప్రత్యేక పూజలు అల్పాహార విందు కార్యక్రమాలు జరుగుతాయని, కావునా భక్తులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

విద్యార్థినికి నగదు ప్రోత్సాహకం

కనిగిరిరూరల్: ఏపీ మోడల్ స్కూల్‌లో ఈ ఏడాదికి పదో తరగతి పరీక్ష ఫలితాల్లో ప్రతిభ చాటిన విద్యార్థిని తాతపుడి జూలికి ఎస్‌ఎంసీ చైర్మన్ పందిటి మోహన్ శుక్రవారం రూ.5 వేలు ప్రోత్సాహక నగదు అందజేశారు. కార్య క్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ పద్మావతి తులసి, అధ్యాపకులు పాల్గొన్నారు.

702 పొగాకు బేళ్లు కొనుగోలు



టంగుటూరులో వేలం నిర్వహిస్తున్న నిర్వహణాధికారి శ్రీనివాసరావు

టంగుటూరు: స్థానిక పొగాకు వేలం కేంద్రం పరిధిలో శుక్రవారం జరిగిన వేలంలో 702 బేళ్లు కొనుగోలు జరిగాయి. మల్లవరప్పాడు, శివపు రం, గొర్లమిట్ట, మట్టిపాడు గ్రామాలకు చెందిన రైతులు 874 బేళ్లను వేలాని తీసుకురాగా వాటిలో 702 కొనుగోలు జరగగా, 172 బేళ్లు తిరస్కరణ జరిగాయి. గరిష్ట ధర రూ. 280 కాగా, కనిష్ట ధర రూ. 160 పలకగా, సరాసరి రూ. 217. 91 ధర పలికింది. వేలంలో మొత్తం 25 మంది వ్యాపారులు పాల్గొన్నారని వేలం నిర్వహణాధికారి శ్రీనివాసరావు తెలిపారు.

ఓటరు జాబితా తయారీలో బీఎల్వోలు కీలకం



సమావేశంలో మాట్లాడుతున్న ఈఆర్వో కుమార్

సింగరాయకొండ: ఓటరు జాబితా తయారీలో బీఎల్‌ఓలు అప్రమత్తంగా ఉండి కేంద్ర ఎన్నికల కమిషన్ సూచన ప్రకారం ఓటర్ల జాబి తాను సిద్ధం చేయాలని నియోజకవర్గ ఎలక్టో రల్ రిజిస్ట్రేషన్ అధికారి ఏ కుమార్ ఆదేశిం చారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యా లయంలో శుక్రవారం కేంద్ర ఎన్నికల సంఘం -ఇండియా ఇంటర్నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డెమోక్రసీ అండ్ ఎలక్షన్ మేనేజిమెంట్ ఆదే శాల ప్రకారం బీఎల్‌ఓలకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఇన్‌చార్జి తహశీల్దార్ వీ పుల్లారావు, డీటీ టి ప్రసాద్, జరుగుమల్లి ఏఎస్‌ఓ సుబ్రమ్మణ్యం, కొండపి డీటీ వీ బ్రహ్మయ్య, సిబ్బంది పాల్గొన్నారు.





గుంతలు పడిన పాకల-ఊళ్లపాలెం రహదారి

బాబూ.. రోడ్లు ఎప్పుడు మెరుస్తాయి !





అధ్వానంగా ఉన్న సింగరాయకొండ-పాకల రహదారి

- అధ్వానంగా మండలంలోని గ్రామీణ రోడ్లు
- రోడ్లు అద్దాల్లా ఎప్పుడు మెరుస్తాయంటున్న ప్రజలు
- ప్రమాదాల బారిన ప్రయాణికులు, ప్రజలు
- పట్టించుకోని కూటమి ప్రభుత్వం, అధికారులు

సింగరాయకొండ:

కూటమి అధికారంలోకి వచ్చి ఏడాది దాటినా గ్రామాల్లో సమస్యలు ఎక్కడికక్కడ తిష్టవేశాయి. చేతలో చూపించే ప్రభుత్వం కాదు.. కేవలం మాటలు చెప్పి తప్పించుకునే ప్రభుత్వంగానే కనబ డుతోందని ప్రజలు బాహాటంగా విమర్శిస్తున్నారు. మండల కేంద్రం నుంచి ఏ గ్రామానికి వెళ్లాలన్నా గుంతల మయమైన రోడ్లతో ప్రజలు తీవ్ర ఇబ్బం దులు పడుతున్నారు. రోడ్లకు మరమ్మతులు చేయాలని ప్రజలు అధికారులకు, ప్రజా ప్రతినిధు లకు విజ్ఞప్తి చేసినా ప్రయోజనం లేదని విమర్శిస్తు న్నారు. కాని ముఖ్యమంత్రి చంద్రబాబు మాత్రం నియోజకవర్గంలో రోడ్లు అద్దాల్లా మెరవాలని.. గుంతల మయంగా ఉంటే ఆ నియోజకవర్గ ప్రజాప్రతినిధి బాధ్యత వహించాలని ఆదేశాలు ఇచ్చారు. కాని ఎవరూ కూడా పట్టించుకున్న దాఖలాలు లేవని ప్రజలు ఆరోపిస్తున్నారు.

అడుగుకో గుంత..

మండల కేంద్రం నుంచి పాకలకు వెళ్లే రహదారి, పాకల నుంచి ఊళ్లపాలెం వెళ్లే రహదారి, పాకల నుంచి టంగుటూరు మండలం రావివారిపాలెం వెళ్లే రహదారి, కలికవాయ గ్రామం నుంచి జరుగు మల్లి మండలం నందనవనంకు వెళ్లే రహదారి, శానంపూడి, కనుమళ్లకు వెళ్లే రహదారులు అధ్వా నంగా తయారయ్యాయి. మండల కేంద్రంలోని ప్రధాన రహదారి కూడా గుంతలమయంగా మారి రాకపోకలకు తీవ్ర ఇబ్బందులుగా మారాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. పాకల బీచ్‌కు వెళ్లే సంద ర్శకులు నానా అవస్థలు పడుతున్నారు.

గుంతల రోడ్లతో తరచు ప్రమాదాలు..

గుంతల రోడ్లతో తరచు రోడ్డు ప్రమాదాలు జరు గుతున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ రోడ్లపై గర్భిణులు ప్రయాణిస్తే డెలివరీ అవటం ఖాయమని ప్రజలు ఆరోపిస్తున్నారు. పంచాయతీ రాజ్ అధికారులు మాత్రం రోడ్ల నిర్మాణానికి ప్రతి పాదనలు పంపామని నిధులు మాత్రం మంజూరు కాలేదని ఆరోపిస్తున్నారు. ఇటీవల పల్లె పండుగ పథకం కింద మండలంలో కోట్లాది రూపాయలతో నిర్మించిన సిమెంటు రోడ్లు, డ్రైనేజీలకు ఇంతవరకు నెలలు గడుస్తున్నా డబ్బులు రాలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఎన్నికల్లో మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం తన ఎన్నికల హామీలను అమలు పరిచి రోడ్లను అద్దా ల్లాగా తీర్చిదిద్ది తమ ఇబ్బందులు తీర్చాలని ప్రజలు కోరుతున్నారు.

నేడు వైఎస్సార్ సీపీ మండల విస్తృతస్థాయి సమావేశం

పామూరు: 'బాబు ష్యూరిటీ–మోసం గ్యారెంటీ' కార్యక్రమంలో భాగంగా నేడు శనివారం మధ్యాహ్నం 3 గంటలకు స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో పార్టీ మండలస్థాయి విస్తృత సమావేశం నిర్వహిస్తున్నట్లు పార్టీ మండల అధ్య క్షుడు గంగసాని హుసేన్‌రెడ్డి తెలిపారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శుక్రవారం ముఖ్య నాయకుల సమావేశంలో హుసేన్‌రెడ్డి మాట్లా డుతూ పార్టీ విస్తృతస్థాయి సమావేశానికి వైఎ స్సార్ సీపీ కనిగిరి నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ దద్దాల నారాయణయాదవ్ ముఖ్య అతిథిగా హాజరవుతారన్నారు. సమావేశానికి వైఎస్సార్ సీపీ ప్రజాప్రతినిదులు, మండలపార్టీ, గ్రామపా ర్టీ విభాగాల నాయకులు, కార్యకర్తలు, అభిమా నులు పెద్దసంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని జయ ప్రదం చేయాలని ఆయన కోరారు. సమావేశంలో పార్టీ రాష్ట్ర గ్రీవెన్స్ సెల్ సెక్రటరీ గట్లా విజయభా స్కర్‌రెడ్డి, రెక్కల వెంకటేశ్వరరెడ్డి, గుమ్మళ్ల వెంక టేశ్వర్లు, మితికాల బాలకృష్ణ, గాజులపల్లి రాజశే ఖర్‌రెడ్డి, రాచకొండ మహేంద్ర పలువురు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న పార్టీ మండల అధ్యక్షుడు హుసేన్‌రెడ్డి

రేపు పీసీపల్లిలో బాబు ష్యూరిటీ– మోసం గ్యారంటీ

పీసీపల్లి: బాబు ష్యూరిటీ– మోసం గ్యారంటీ కార్యక్ర మంలో భాగంగా స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయం లో ఆదివారం ఉదయం 10 గంటలకు సమావేశం నిర్వహిస్తున్నట్లు మండల కన్వీనర్ గోపవరపు బొర్రా రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి నియో జకవర్గ పార్టీ ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్ ముఖ్యఅతిథిగా హాజరవుతారని, మండలంలోని ప్రజాప్రతినిధులు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభి మానులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

సుబ్బారెడ్డి మృతి పార్టీకి తీరనిలోటు

పామూరు: వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు ఉడుముల వెంకటసుబ్బారెడ్డి (71) (యర్రపురెడ్డి) మృతి వైఎస్సార్ సీపీకి తీరనిలోటని పార్టీ మండల అధ్యక్షుడు గంగసాని హుసేన్‌రెడ్డి అన్నారు. మండలం లోని దూబగుంట్ల గ్రామానికి చెందిన పార్టీ సీనియర్ నాయకులు ఉడుముల వెంకటసుబ్బారెడ్డి శుక్రవారం ఉదయం అనారోగ్యంతో మృతిచెందారు. విషయం తెలుసుకున్న పార్టీ మండల అధ్యక్షుడు గంగసాని హుసేన్‌రెడ్డి, కల్లూరి రామిరెడ్డి పలువురు మృతుని భౌతిక కాయానికి పూలమాలవేసి ఘనంగా నివాళుల ర్పించారు. నివాళులర్పించిన వారిలో పార్టీ గ్రీవె న్స్‌సెల్ రాష్ట్ర కార్యదర్శి గట్లా విజయబాస్కర్‌రెడ్డి, కం దుల శివరామిరెడ్డి, కోట వెంకటక్రిష్టారెడ్డి, మన్నే హరనాథరెడ్డి, సూరిపోగు మాల్యాద్రి పలువురు పార్టీ నాయకులు ఉన్నారు.



సుబ్బారెడ్డి భౌతికకాయం వద్ద నివాళులర్పిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

టంగుటూరు: టంగుటూరు 33 కేవీ విద్యుత్ స్టేషన్లో లైన్ల మరమ్మతుల కారణంగా విద్యుత్ సరఫరా శని వారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం గం.1:30 వరకు నిలిపేయనున్నట్లు ఏఈ రామకృష్ణ శుక్రువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఏఈ మాట్లాడుతూ రాయవారిపాలెం పరిధిలోని 33/11 కేవీ సబ్ స్టేషన్లో పరిధిలోని టంగుటూరు టౌను, పసుకుదురు, రాయవారిపాలెం, వెలగపూడి 33/11 కేవీ కేవీ సబ్ స్టేషన్లో పరిధిలోని అనంతవరం, ఆలకూ రపాడు, వెలగపూడి, తాళ్లపాలెం గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపేస్తారని రైతులు, వినియోగదారులు సహకరించాలని ఏఈ కోరారు.



కార్యక్రమంలో మాట్లాడుతన్న బైరెడ్డి సిద్ధార్థరెడ్డి, పక్కన ఆదిమూలపు సురేష్



జెడ్పీ చైర్ పర్సన్ వెంకాయమ్మ, మాజీమంత్రి రోజాలకు జ్ఞాపిక అందజేస్తున్న మహిళా నాయకులు

వైఎస్సార్ సీపీ కేడర్‌లో నూతనోత్సాహం

కొండపి: నియోజకవర్గ కేంద్రం కొండపిలో నిర్వహించిన 'బాబు ష్యూరిటీ–మోసం గ్యారెంటీ' కార్యక్రమం వైఎస్సార్ సీపీ శ్రేణుల్లో నూతనోత్సాహం నింపింది. జిల్లా స్థాయి నాయ కులే కాక రాష్ట్రస్థాయి నుంచి ముఖ్య నాయకుల తరలివ చ్చారు. వారు చేసిన ప్రసంగాలు పార్టీ కేడర్‌లో మరింత ధైర్యాన్ని నింపాయి. ఈసందర్భంగా కొండపికి తరలి వెళ్తున్న నాయకులు, కార్యకర్తలను పోలీసులు అడుగడుగునా ఇబ్బం దులు పెట్టారు. అయినా లెక్కచేయకుండా సభకు భారీగా హాజరయ్యారు.



కార్యకర్తలు, నాయకులను ఉద్దేశించి మాట్లాడుతున్న సతీష్‌రెడ్డి







మాట్లాడుతున్న బత్తుల బ్రహ్మానందరెడ్డి, తూమాటి మాధవరావు, డాక్టర్ వెంకయ్య



పోలీసులు ఆపేయడంతో నడుచుకుంటున్న వెళ్తున్న పార్టీ శ్రేణులు



సభకు వెళ్లకుండా అడ్డుకుంటున్న పోలీసులు



కార్యక్రమానికి భారీగా హాజరైన వైఎస్సార్ సీపీ శ్రేణులు

పొగాకు వేలం కేంద్రాన్ని పరిశీలించిన ఆర్‌ఎం



వేలం కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఆర్‌ఎం రామారావు

కనిగిరిరూరల్: కనిగిరి టుబాకో వేలం కేం ద్రాన్ని టుబాకో బోర్డు రీజనల్ మేనేజర్ రామారావు శుక్రవారం సందర్శించారు. పొగాకు రైతులకు, ఆక్షన్ అధికారులకు పలు సూచనలు చేశారు. అలవలపాడు క్లస్టర్ పరి ధిలోని గ్రామాల నుంచి 696 బేళ్లు యార్డుకు రాగా, 497 బేళ్లు కొనుగోలు జరగ్గా, 199 బేళ్లను తిరస్కరించారు. గరిష్ట ధర రూ 280 పలుకగా, కనిష్ట ధర రూ 150 పలికింది. సరాసరి ధర రూ 239 పలికినట్లు బోర్డు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో ఆక్షన్ సూపరిండెంట్ కోటేశ్వరరావు, ఎఫ్‌ఓ అనితా, తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

మా క్లయింటు అయిన **మారెడ్డి వెంకట సుబ్బారెడ్డి S/o వెంకట రమణా రెడ్డి,** గుర్రప్పడియ గ్రామం, కొండపి మండలం, ప్రకాశం జిల్లా ఇచ్చిన సంజాయిషి మేరకు... **సొంగా మాల్యాద్రి S/o పెద మాలకొండయ్య** తేది 15-01-2025న మా క్లయింట్‌కు క్రింది షెడ్యూల్ ఆస్తి విక్రయ స్వాధీనపు అగ్రిమెంట్ వ్రాసియిచ్చినాడు మా క్లయింట్ ఎన్ని సార్లు రిజిస్ట్రేషన్ చేయమని సొంగా మాల్యాద్రిని అడిగిన కూడా చేయనందున మా క్లయింటు సింగరాయకొండ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కోర్టు నందు I.ANo:70/2025, OS No. 60/2025 నెంబరు గల దావా సొంగా మాల్యాద్రి పైన వేసి వున్నాడు. ఈ దావా ప్రస్తుతం కోర్టులో పెండింగ్ లో వున్నది. కావున మా క్లయింటుకు తెలియకుండా ఈ క్రింది షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని ఇతరులు ఎవరైన అమ్మిన యెడల, కొన్నయెడల చెల్లనేరదు. మా క్లయింటు హక్కులను బద్రపరచజాలదు.

షెడ్యూలు: ప్రకాశం జిల్లా, సింగరాయకొండ సబ్ రిజిస్ట్రేషన్, కొండపి మండలం, గుర్రప్పడియ గ్రామ సర్వే నెం. 9/12 విస్తీర్ణం య 0.75 సెంట్లు భూమికి **హద్దులు : తూర్పు:** బొమ్మారెడ్డి వరలక్ష్మి వగైరాల భూమి, **దక్షిణం:** కొలా సుబ్బారావు వగైరాల భూమి, **పడమర:** సొంగా దుర్గయ్య వగైరాల భూమి, **ఉత్తరం :** చల్లా సూర్యనారాయణ వగైరాల భూమి.

ఇట్లు : డా॥ కొల్లూరు వెంకట నరసింహారావు, దేగా సురేష్, చిమట సింహాద్రి
వాది తరుపు న్యాయవాదులు
సింగరాయకొండ, సెల్ : 9848509619

టెన్త్ విద్యార్థులకు స్టడీ అవర్స్ నిర్వహించాలి

సీఎస్‌పురం(పామూరు): పదో తరగతి విద్యార్థులకు ప్రతిరోజు స్టడీ అవర్స్ నిర్వహించాలని ఎంఈవో రాజాల కొండారెడ్డి అన్నారు. మండలంలోని సీ.నా గులవరం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలను, చింత పూడి ప్రాథమిక పాఠశాలను శుక్రవారం ఆయన ఆక స్మిక తనిఖీ చేశారు. ఈసందర్భంగా రికార్డులను పరి శీలించి విద్యార్థులతో మాట్లాడారు. ఈసందర్భంగా ఎంఈఓ 9, 10 తరగతుల విద్యార్థులతో సబ్జెక్టుల వారీగా సిలబస్ పూర్తిపై చర్చించి నిర్దేశిత సమయం లో పూర్తిచేయాలని హెచ్‌ఎం బి.డేవిడ్‌కు సూచిం చారు. అదేవిధంగా ప్రభుత్వం విద్యార్థులకు అందిం చిన కిట్‌లకు సంబంధించి అథెంటికేషన్ త్వరితగ తిన వేయించాలన్నారు. కార్యక్రమంలో హెచ్‌యం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



విద్యార్థుల చేత తంబ్ వేయిస్తున్న ఎంఈవో కొండారెడ్డి

నేడు కరేడు రైతులతో తూమాటి ముఖాముఖి

ఉలవపాడు: భూసేకరణకు వ్యతిరేకంగా పోరాడు తున్న కరేడు రైతులకు అండగా ఉండడంతో పాటు వారి అభిప్రాయాలను సేకరించడానికి ఎమ్మెల్సీ తూమాటి మాధవరావు ముఖాముఖి నిర్వహించను న్నట్లు మాధవరావు కార్యాలయం ప్రకటన విడుదల చేసింది. ఉదయం 9 గంటలకు రామకృష్ణాపురం, 10 గంటలకు ఉప్పరపాలెం, 11 గంటలకు పాట్నేళ్లగుంట, 11.30 కు పొల్లుగట్టు సంఘం, 12 గంటలకు ఆకుతోట సంఘం, ఒంటి గంటకు ధర్మారెడ్డి సంఘం లో పర్యటిస్తారు. భోజన అనంతరం 4 గంటలకు మర్రిచెట్టు సంఘం, 5 గంటలకు బాలకోటయ్య సం ఘం, 5.30 వాక గ్రామాలలో పర్యటించి రైతులతో మాట్లాడతారు. 13 న కూడా కరేడు పంచాయతీలోనే పర్యటన ఉంటుందని తెలిపారు. రైతుల అభిప్రా యాలు తెలుసుకుని వారికి తోడుగా శాసనమండలిలో సమస్యలు లేవనెత్తనున్నట్లు చెప్పారు.

కొండపి తరలి వెళ్లిన నాయకులు



కొండపికి తరలివెళ్తున్న కందులూరు నాయకులు

టంగుటూరు: నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశానికి టంగుటూరు నుం చి వైఎస్సార్ సీపీ మండల పార్టీ అధ్యక్షుడు చింతపల్లి హరిబాబు అధ్వర్యం లో భారీగా బైకులు, కార్లతో ర్యాలీగా వెళ్లారు. పోలీసులు అడుగడుగునా అడ్డంకులు సృష్టించినా లెక్కచేయకుండా జగనన్న మీద అభిమానంతో తరలి వెళ్లి సమావేశాన్ని విజయవతం చేశారు.

వైఎస్సార్ సీపీ నేతలకు సన్మానం

కొండపి: కే ఉప్పలపాడులో జిల్లా ఉపాధ్యక్షుడు ఢాకా పిచ్చిరెడ్డి గృహంలో మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్ తేనేటి విందులో పాల్గొన్నారు. అనం తరం మిట్టపాలెం గ్రామంలో మండవ మాలకొండయ్య వైఎస్సార్ సీపీ కీలక నేతలకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు.